
శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్
పుట్టింటి గౌరవం
కథ-నిర్మాత :
ఎన్.వి.సుబ్బరాజు
స్క్రీన్ ప్లే-దర్శకత్వం :
పి.చంద్రశేఖరరెడ్డి B.A.

కథ

వేణు, శాంతి అన్నా చెల్లెళ్ళు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణిస్తారు. మేనత్త ధనలక్ష్మి ఆస్తంతా అన్యాయంగా స్వాధీనపర్చుకుని వేణు- శాంతులను ఇంటినుండి గెంటివేస్తుంది. వేణు తన చెల్లిని ఆరోప్రాణంగా చూసుకుంటూ అపురూపంగా పెంచుతాడు. శాంతికి కూడ అన్నయ్యంటే వల్లమాలిన అభిమానం; శాంతి మేనత్త కొడుకైన ప్రసాద్‌ను ప్రేమిస్తుంది. ఏభైవేలు కట్నం ఇస్తేనే శాంతిని కోడలుగా చేసుకుంటానని చెబుతుంది ధనలక్ష్మి. చెల్లిమనసు నొప్పించటం యిష్టంలేని వేణు ఎలాగైనా ఏభైవేలు సంపాయించి, ఆ పెళ్ళి జరిపించాలని నిశ్చయించుకుంటాడు.

వేణు రావుబహద్దూర్ రంగనాథంగారి ఎస్టేటులో మేనేజరుగా పనిచేస్తుంటాడు. రావుగారి ఏకైక పుత్రిక 'వాణి' తండ్రి పెంపకంలో చిన్నతనంనుండే నాగరికత పేరుతో కొన్ని చెడు అలవాట్లకు బానిసవుతుంది. వాణి పెళ్ళి రావుగారికి పెద్ద సమస్యగా తయారవుతుంది. అటువంటి పరిస్థితుల్లోనే వేణు తన చెల్లి పెళ్ళికి కావాల్సిన కట్నం గురించి మధనపడ్తుంటాడు రావుగారి బలవంతంమీద అసలు విషయం బయట పెట్టుతాడు. వేణు వద్దని వారిస్తున్నా రావుగారు ఏభైవేలు ఇస్తాడు. వేణుకు అభ్యంతరం లేకపోతే తన కూతురు వాణిని పెళ్ళిచేసుకుని తన పరువు ప్రతిష్టలు కాపాడమని వేడుకుంటాడు.

పెళ్ళిచేసుకుని వాణిని సక్రమ మార్గంలో పెట్టుకోగలననే ధైర్యంతో ఆ పెళ్ళికి ఒప్పుకుంటాడు వేణు. శాంతి పెళ్లి ప్రసాద్‌తోను, వేణు పెళ్లి వాణితోను జరిగిపోతాయి. కానీ కాలం జరిగే కొద్ది పరిస్థితులు తారుమారౌతాయి. అక్కడ ధనలక్ష్మి ఇల్లరికపు టల్లుళ్ళయిన రామేశం కామేశాల దుర్బోధలతో శాంతిని అపార్థం చేసుకుని ఇంటి నుండి గెంటివేస్తుంది- భర్త ఆదరణకుకూడా దూరమైన శాంతి గత్యంతరంలేక ఆత్మహత్యకు తలపడుతుంది. ఇక్కడ కేవలం డబ్బు కోసమే తనను పెళ్ళిచేసుకున్నాడన్న అపోహతో వేణుని నీచంగా అవమానిస్తుంది. దాంతో వేణు ఇల్లువదలి బయటకు వచ్చేస్తాడు.

శాంతిని ఇంటినుండి వెళ్ళగొట్టించి ధనలక్ష్మి యింట్లో పాగావేసి ఆస్తిని కాజేయాలని ఇంటి అల్లుళ్ళయిన రామేశం, కామేశాల యుక్తి కుయుక్తులు ఎంతవరకు ఫలిస్తాయి? ఇంటినుండి నిర్దయగా వెళ్ళగొట్టబడిన శాంతి బ్రతుకు ఏమౌతుంది?

వాణికి బుద్ధివచ్చేలా చేసి పరిస్థితుల్ని చక్కపెట్టాలనుకుని ఇల్లు వదలి వచ్చిన వేణు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటాడు?

ఈ విషయాలు తెరపై చూసి తెలుసుకోండి.

❋ పాటలు ❋

పాట నెం. 1 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : సుశీల – యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

శాంతి : అన్నయ్యా, నను కన్నయ్యా–నాకన్నుల వెలుగే నీవయ్యా
॥అన్నయ్యా॥

వేణు : చెల్లెమ్మా–నను కన్నమ్మా–నీ చల్లని మనసే ఇల్లమ్మా
నా ఇల్లమ్మా ॥చెల్లెమ్మా॥

వేణు : అమ్మా అని పిలిచినప్పుడు నువ్వే పలికావూ
ఆకలినైనా ఆశలనైనా నీకే చెప్పానూ ॥చెల్లెమ్మా॥

శాంతి : తల్లీ తండ్రీ నీవై నీ చెల్లిని పెంచావూ
అన్నెం పున్నెం అన్నిటికీ నా అన్నే అనుకున్నాను
॥అన్నయ్యా॥

వేణు : మూడు పువ్వులూ ఆరుకాయలుగ నువ్వుండాలీ
ముద్దూ ముచ్చటలన్నీ నిన్ను వరించాలి ॥చెల్లెమ్మా॥

శాంతి : చక్కని చుక్క నాకు వదినెగా రావాలి
చెలిమి కలిమితో నీ కాపురం కళకళలాడాలి ॥అన్నయ్యా॥

పాట నెం. 2 రచన : దాశరధి

పాడినవారు సుశీల అండ్ కోరస్

వాణి : హల్లో మైడియర్ – సరదాలతో జలసాలతో
గడపాలిలే జీవితం ॥హల్లో॥

కోరస్ : హరిఓం హరిఓం హరిఓం అనిపాడుదాం ॥హరి ఓం॥

వాణి : హుషారు గొలిపే యీ వేళలో
బస్ పసందుగానే వుండిలే

మజాలుచేసే వయసులో
అహా భుజాలు కలిపి సాగిపో
కళ్ళు-కళ్ళు కలవగానే
వళ్ళు-ఝుల్ ఝుల్ అందిలే ॥హల్లో॥

వాణి : అహ గులాబిలాంటి యవ్వనం
అహ గుభాళించుతూ వున్నదీ
కుషీ కుషీగా మన జీవితం
ఊయల లూగే ఈ క్షణం
కోరుకున్న - వారితోనే
కోర్కెలన్నీ పంచుకో - హాయ్ ॥హల్లో॥

వాణి : నిషా నిషాగా వున్నదీ
ఇది బలేబలేగా వున్నది
ఇవాళ లోకం మరిచిపో
ఇలాంటి సమయం రాదులే
వయసులోని - వేడిలోనె
ఆడుకుందాం అందరం ॥హల్లో॥

పాట నెం. 3 రచన : కొసరాజు

పాడినవారు : సుశీల అండ్ కోరస్

పల్లవి : ఓయమ్మో బంగారుబొమ్మా ముద్దులగుమ్మా
సమే నీ రొట్టె విరిగి నేతిలో పడ్డదమ్మా ॥ఓయమ్మా॥

చరణం 1 మన్మధుణ్ణి తలదన్నే మగడొచ్చాడు
మరుమల్లెలుజల్లి నిన్ను మురిపిస్తాడు
మెడనిండా హారాలను దిగవేస్తాడు
ఉయ్యాలా జంపాలా వూగిస్తాడు ॥ఓయమ్మా॥

చరణం 2 నువ్వూ అడుగుబెట్టు రాజ్యంలో అద్దాల మేడుంది
సూర్య చంద్రులు రోజూ చూచే రివాజుంది

ఏనుగులూ - గుర్రాలూ ఎదురు చూస్తుంటాయి
ఎంతో - అదృష్టం - నీది - ఓ అమ్మాయీ ॥ఓయమ్మా॥

చరణం : ధనరాసులలో నిత్యం మునిగి తేలిపోవాలీ
నువ్వు పట్టుకుంటే మట్టైనా బంగారం కావాలి
మెట్టినింటికీ ఎంతో పేరు తేవాలీ
నీ పుట్టింటి గౌరవం నిలబెట్టాలి - ॥ఓయమా॥

పాట నెం. 4 రచన : దాశరధి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : వాణీ ! నా రాణీ ! పెళ్ళంటే కాదు మజాకా
అలివేణీ ! పూబోణీ ! చూపిస్తా నా తడాఖా ॥వాణీ॥

చరణం 1 మిసమిసలాడే నీ బుగ్గలను
ముద్దులతో ముంచేస్తా
బుసబుస పొంగే నీ వయసంతా
కసికసిగా దోచేస్తా
బిగి కౌగిలిలో బిగించి నిన్నూ
ఉక్కిరి బిక్కిరి చేసేస్తా ॥వాణీ॥

చరణం 2 ముద్దులగుమ్మా ఈ తొలిరేయీ
నిద్దుర పోనిస్తానా
నిగనిగలాడే నీ పెదవులలో
మధువులు వదిలేస్తానా
తాళిగట్టిన మొగుణ్ణి నేనూ
తప్పించుక పోలేవూ ॥వాణీ॥

పాట నెం. 5 | రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల

పల్లవి : తాగూ మనసైతే మధువు తాగూ
వీల్లేకుంటే విషం తాగూ
మధువు మత్తెక్కిస్తుంది
విషం గట్టెక్కిస్తుంది ॥తాగూ॥

చరణం 1 బ్రాందీ - విస్కీ - జిన్ను రమ్ము
రకరకాల మధువులూ
భార్యా భర్తలు - తల్లీ పిల్లలూ
పలురకాల బంధాలూ
ఏదైనా నిషా తగ్గు వరకే
ఎవరైనా రుణం తీరువరకే
ఆపై మిగిలేదేముంది .... ?
ఖాళీ సీసాలు - కాలిన బూడిదలు ॥తాగూ॥

చరణం 2 ఐశ్వర్యం - అధికారం
సౌందర్యం - సంసారం
మనిషికి ఏదో ఒకటుండాలి మత్తు పదార్థం
ఏదైనా కరిగిపోవువరకే
ఎవరైనా కన్ను మూయువరకే
ఆపై మిగిలేదేముంది .... ?
పగిలిన గ్లాసులు - మిగిలిన ఆశలు ॥తాగూ॥

న టీ న టు లు

కృష్ణంరాజు, భారతి, ప్రసాదబాబు, శుభ, ప్రభాకరరెడ్డి
సూర్యకాంతం, పద్మనాభం, అల్లు రామలింగయ్య

పండరీబాయి, రావు గోపాలరావు, నిర్మల, మిక్కిలినేని, సునందిని

సాక్షి రంగారావు, పుష్పకుమారి, Ch. కృష్ణ, గోకిన రామారావు

అపర్ణ, మోదుకూరి సత్యం, బేబి గౌరి, చంద్రరాజు

నూతన నటి : **సత్యప్రియ** B. A.

టక్నీషియన్స్

మాటలు	:	మోదుకూరి జాన్సన్ B. A. B. L.
పాటలు	:	ఆత్రేయ, దాశరధి, కొసరాజు
సంగీతం	:	సత్యం
నేపధ్యగానం	:	పి. సుశీల భారతి ఎ.P. బాలసుబ్రహ్మణ్యం
ఫొటోగ్రఫీ	:	వి పి ఆర్ చౌదరి S. I C. A
ఆర్ట్సు	:	చలం
కాస్ట్యూమ్స్	:	టి. మోచ్. సుబ్బారావు
మేకప్	:	జయకృష్ణ
నృత్యాలు	:	హీరాలాల్, చిన్ని-సంపత్, పసుమ ర్తి
స్టంట్స్	:	రాఘవులు
ప్రొడక్షన్ కంట్రోలర్	:	నందం వెంకటకృష్ణ
ఎడిటర్	:	నాయని మహేశ్వరరావు
అసోసియేట్ డైరెక్టర్	:	పి. యస్. కృష్ణమోహన్ B. A.

అన్నపూర్ణ ఫిలిమ్స్ రిలీజ్

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్



పుట్టింటి గౌరవం

కథ - నిర్మాత:
ఎన్.వి.సుబ్బరాజు

స్క్రీన్‌ప్లే దర్శకత్వం:
పి.చంద్రశేఖరరెడ్డి B.A.,

అన్నపూర్ణా ఫిలిమ్స్